

గురుకులంలో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -కరప

మండలంలోని కరపలో మహాత్మాజ్యోతీబా పూలే బిసి బాలుర గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కెవి.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4-4-2023 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 1-9-2012 నుంచి 31-8-2014 మధ్య పుట్టిన బిసి అభ్యర్థులు, 1-9-2010 నుండి 31-9-2014 మధ్య పుట్టిన ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు. 2021-22, 2022-23 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3, 4 తరగతులు చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోడానికి అర్హులన్నారు. జిల్లావారీ రాతపరీక్షలో ఎంపిక చేసిన విద్యార్థులకు పాఠశాలలు కేటాయించనున్నారన్నారు.

టిడిపి ప్రత్తిపాడు ఇన్‌ఛార్జి ఎవరో..?

ప్రజాశక్తి- రౌతులపూడి



టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరుపుల రాజా హఠాన్మరణంతో నియోజకవర్గ బాధ్యతలు ఎవరికి దక్కుతాయోనని టిడిపి శ్రేణుల్లో సందిగ్ధంలో ఉన్నాయి. రాజా సతీమణి సత్య ప్రభకు టికెట్ కేటాయిస్తే గెలిపించుకుంటామని సోషల్ మీడియాలో నినాదాలు వినిపిస్తున్నాయి. రాజా మతదేహానికి నివాళులు అర్పించేందుకు టిడిపి అధినేత చంద్రబాబు వచ్చిన సమయంలో కార్యకర్తలు తమ వాణి వినిపించారు. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్న రాజా సతీమణి ఇన్‌ఛార్జి పదవి, ఎంఎల్‌ఎ టికెట్‌కు అర్హురాలని నాయకులు బహిరంగంగానే తెలుపుతున్నారు.

ఇటీవల తుని ఇన్‌ఛార్జి పదవిని మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకష్ణుడు కుమార్తె దివ్యకు కేటాయించడం, అప్పటివరకు ఇన్‌ఛార్జిగా ఉన్న కృష్ణుడును టిడిపి రాష్ట్ర నాయకులతో కలిసి టిడిపి అధినేత చంద్రబాబు బుజ్జగించడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. పార్టీ కష్టకాలంలో సేవలందించిన కృష్ణుడుకే టికెట్ ఇవ్వాలనే డిమాండ్ తునిలో ఎక్కువగా ఉంది. రాజా మరణానంతర పరిస్థితులతో యనమల పేరు మరోసారి ప్రత్తిపాడు తెరపైకి వచ్చింది. ప్రతిపాడు నియోజకవర్గంలో యాదవ సామాజికవర్గ ఓటర్లు అధికంగా ఉండడం, ప్రత్తిపాడు నియోజకవర్గ సీటును ఆ సామాజిక వర్గానికి కేటాయిస్తే గెలుపు తథ్యం అనే భావన గత మూడు ఎన్నికల నుంచీ ఉంది. కృష్ణుడుకు ప్రత్తిపాడు టికెట్ ఇస్తే జిల్లాలోని పిఠాపురం, తుని నియోజకవర్గంలో ఉన్న యాదవ సామాజిక వర్గం చెందిన వారిని తమ వైపు తిప్పుకునేలా చేయవచ్చనే భావన పార్టీ అధిష్టానంలో ఉన్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ విషయం అధినేత దష్టిలోనూ ఉండడం, పొలిట్‌బ్యూరో సభ్యులు రామకష్ణుడుకు సోదరుడు కావడం కష్ణుడుకు కలిసి వచ్చే అవకాశం ఉంది. టిడిపి జిల్లా అధ్యక్షునిగా ఉన్న జ్యోతుల నవీన్ కాకినాడ ఎంపీ టికెట్ లేదా ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ టికెట్ ఆశిస్తున్నట్టు సమాచారం. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఆయనకు విస్తత పరిచయాలు ఉండడం, వరుపుల కుటుంబంతో బంధుత్వం నవీన్‌కు కలిసి వచ్చే అవకాశం. ఇప్పటికే రెండుసార్లు ఎంఎల్‌ఎగా పని చేసి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వరుపుల సుబ్బారావుకే టికెట్ అంటూ ఆయన వర్గీయులు ప్రచారంలో ఉన్నారు. సుబ్బారావు ప్రస్తుతం వైసిపి కొనసాగుతున్నారు. ఆయన వైసిపి అనపర్తి నియోజకవర్గ పరిశీలకునిగా ఉన్నారు.

అంబరాన్నంటిన హోలీ సంబరాలు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్, గండేపల్లి

కాకినాడ నడిబొడ్డున హోలీ ఫెస్టివల్ ఐటిఐ పక్కన ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా కేరింతలతో హోలీ సంబరాల్లో పాల్గొనిశుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువత తీన్ మార్ డిజె నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఫ్యాబిన్ ఈవెంట్స్ తేజ నాయుడు నిర్వహించిన ఈ హోలీ ఫెస్టివల్ కో స్పాన్సర్గా ఎస్ఎల్ ఈవెంట్స్ యమున, ప్రమోషనల్ పార్టనర్‌గా మగువ ఈవెంట్స్ దీప్తి కలిసి సంయుక్తంగా భద్రతతో ప్రొఫెషనల్ ఈవెంట్ మేనేజర్ల బందం చక్కగా నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో వంటకాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారు.

గండేపల్లి మండలం సూరంపాలెం వివిధ దేశాలు, రాష్ట్రాల విద్యార్థులతో విభిన్న మతాలు సంస్కతుల సమాహారంగా ఉన్న ఆదిత్య క్యాంపస్‌లో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ డాక్టర్ నల్లిమిల్లి సతీష్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వసంత రుతువు ఆగమనాన్ని తెలియజేసే విధంగా హోలీని దేశవ్యాప్తంగా ఆనందంగా, ఉల్లాసంగా జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. 'ఇంద్ర ధనుస్సులో రంగులు ఇంటింటా వసంతం కురిసిన ఆనందాల పండుగ హోలీ సందర్భంగా ఆదిత్య కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు' అని ఆయన సందేశం ఇచ్చారు. గర్ల్స్, బాయ్స్ హాస్టల్ విద్యార్థులు తమ హాస్టల్ గ్రౌండ్‌లో వేడుకలు జరుపుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు హాస్టల్ ఇన్‌ఛార్జిలు పి.ప్రసాదరావు, సరిత పాల్గొన్నారు.


హోలీ వేడుకల్లో పాల్గొన్న యువత


ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు

ప్రతిభ స్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్ట్

ప్రజాశక్తి-సామర్లకోట

స్థానిక ప్రతిభ స్కూల్లో పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం ఫుడ్ ఫెస్ట్, మాస్టర్ చెఫ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్, డైరెక్టర్ జివిఎస్.ప్రకాష్ సుధారాణి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పిల్లలు బయట తినే తినుబండారాలపై మక్కువ పెంచుకుంటూ అనారోగ్యాలకు గురవుతున్నారని, దీనిలో భాగంగా ఇంటిలో చేసిన వంటలు తినడానికి పిల్లలు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇంటి వద్ద తల్లులు కూడా రుచికరంగా ఆరోగ్యకరమైన వంటకాలు చేయగలరని విషయాన్ని విద్యార్థులకు తెలిపే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమంలో సుమారు 254 రకాల వంటలను ప్రదర్శించారు. ఈ వంటల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి.సునీత ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కిట్లు పంపిణీ చేస్తున్న ఎస్ఐ

పౌష్టికాహార కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం


స్థానిక దర్గా సెంటర్‌లోని వైజ్ కార్యాలయంలో బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం (మణి) అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో హెచ్ఐవి బాధితులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దాపురం ఎస్ఐ వి.సురేష్ మహిళా చట్టాలు, మహిళల హక్కులు, దిశ యాప్ వల్ల ఉపయోగాలు, సదుపాయాలు, రక్షణ వంటి వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దుర్గాప్రసాద్, విశాలాక్షి, ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాసరావు, వైజ్ ప్రెసిడెంట్ బి.మల్లిక, పిఎండి రాజు తదితరులు పాల్గొన్నారు.


అగ్నిప్రమాదంలో దగ్ధమైన ఇల్లు

అగ్ని ప్రమాదంలో రూ.3 లక్షల నష్టం

ప్రజాశక్తి-పెదపూడి

పెదపూడి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో రెండు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. విఆర్ఒ భద్రిరాజు చండి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో వల్లూరి వెంకటరమణ, అతని కుమారుడు దుర్గాప్రసాద్ కుటుంబాలు ఒకే తాటాకింట్లో నివాసం ఉంటున్నారు. ప్రతి రోజూ మాదిరిగానే మంగళవారం. రాత్రి 9 గంటల సమయంలో వారు నిద్రకు ఉపక్రమించారు. ఆర్ధరాత్రి సమయంలో అగ్రిప్రమాదం సంభవించి ఒక్కసారిగా మంటలు ఇంటి పైభాగానికి వ్యాపించాయి. దీంతో మెలకువ పడిన వారు కట్టుబట్టలతో భార్య పిల్లలతో ఇంట్లోంచి బయటకు పరుగులు తీశారు. మంటల్లో సర్వం కాలి బూడిదయ్యాయి. కట్టుబట్టలతో ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఆపన్న హస్తం కోసం వారు ఎదురుచూస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న కాకినాడ అగ్నిమాపక దళం హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మంటలను అదుపు చేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు భావించారు. సుమారు రూ.3 లక్షలు ఆస్తినష్టం జరిగి ఉంటుందని అంచనా. తహశీల్దార్ టి.సుభాష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేశారు.


మీడియాతో మాట్లాడుతున్న నవీన్

16న వరుపుల రాజా సంతాప సభ

ప్రజాశక్తి-ఏలేశ్వరం

డిసిసిబి మాజీ ఛైర్మన్ వరుపుల రాజా సంతాప సభ ఈ నెల 16న ప్రత్తిపాడులో నిర్వహించనట్టు టిడిపి కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తెలిపారు. బుధవారం ప్రత్తిపాడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రస్థాయి నేతగా ఎదుగుతున్న తరుణంలో రాజా మరణం దురదృష్టకరమన్నారు. ఈ సభకు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు, రాజా అభిమానులు తరలివచ్చి రాజా కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

మహిళలు సమానత్వం కోసం పోరాడాలి

మహిళలు సమానత్వం కోసం పోరాడాలని పలువురు పిలుపు ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం పలుచోట్ల సభలూ సమావేశాలూ నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ యుటిఎఫ్ కార్యాలయంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ కాకినాడ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు బి.నాగమణి అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో విజయా బక్ష్, సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు కె.వి.వి.నగేష్, జిల్లా కార్యదర్శులు షేక్ రహ్మాన్‌బీ, డి.కనకదుర్గాదేవి, రాష్ట్ర కౌన్సిలర్లు సి.వేణు, ఐడికెడి.రాజేశ్వరి, వి.సోనీ పాల్గొన్నారు. **కాకినాడ కార్పొరేషన్** వైసిపి కార్యాలయంలో ఎంపీ వంగా గీత, ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, గుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, సుంకర శివప్రసన్న, నల్లబిల్లి సుజాత పాల్గొన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు మాట్లాడారు. పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఎస్‌పి దంపతులు ప్రారంభించారు. రామారావుపేటలో ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో కరస్పాండెంట్ విజయ్, ధర్మ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ నీలిమ, ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. జగన్నాధపురం ఎఫెక్ట్స్ పాఠశాలలో కరస్పాండెంట్ బేగ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులను సన్మానించారు. జగన్నాధపురం సురేష్ పాఠశాలలో కరస్పాండెంట్ సురేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. **కాకినాడ రూరల్** తూరంగి అల్లూరి సీతారామరాజు కాలనీలో అంగన్‌వాడీ టీచర్ ఐయం విజయ, కె.నాగజ్యోతి, టి.రమాదేవి, కె.దమయంతి, తెలగ్రాపు గిరిజ, జవ్వాది అప్పలరాజు, భవాని, దేవి పాల్గొన్నారు. పండూరు పిహెచ్‌సిలో డాక్టర్ ఆయేషా ఫాతిమా, సర్పవరం జంక్షన్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భమిడి గిరిజా రమాదేవి మాట్లాడారు. టిసి దేవకి దేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ సభ్యులు శ్రీదేవి రెడ్డి, సూర్య కళ, డాక్టర్ శిరీష, రవిశంకర్ పట్నాయక్, అడబాల రత్న ప్రసాద్ పాల్గొన్నారు. మెడికవర్ హాస్పిటల్‌లో డాక్టర్ సిద్ధ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాకినాడ ఎంపీ వంగా గీత, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ హాజరయ్యారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలను ఎంపీ వంగా గీత ఘనంగా సత్కరించారు. **ఇంద్రపాలెంలో** ఐద్వా నాయకులు గేరా పద్మ, అమ్మాజీ, లోవ నాగలక్ష్మి, భవాని, దేవి మహాలక్ష్మి లక్ష్మి పాల్గొన్నారు. జాతీయ దళిత రాజకీయ సమితి అధ్యక్షురాలు బోడపాటి కాంతం లాకుల వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **పెద్దాపురం** యాసలపు సూర్యారావు భవనంలో శ్రామిక మహిళ, సిఐటియు, ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రామిక మహిళ కన్వీనర్ ఉమామహేశ్వరి అధ్యక్షతన మహిళా దినోత్సవం నిర్వహించారు. సిఐటియు నాయకులు జి.బేబిరాణి మాట్లాడారు. మహిళల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి దాడి బేబీ, ఐద్వా కార్యదర్శి కూనిరెడ్డి అరుణ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరత్నం, వరలక్ష్మి రమణమ్మ, ప్రజానాట్యమండలి కళాకారులు రొంగల వీర్రాజు, దారపురెడ్డి కష్ణ, అమత, నమ్రత పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు స్వగహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రంది సత్యనారాయణ, తూతిక రాజు, కాకినాడ రామారావు, కందుల విశ్వేశ్వరరావు, నూనె రామారావు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని సివిల్ జడ్జి జి.బుల్లెమ్మ అన్నారు. డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం(మణి), మడికి రాంబాబు, అత్తిలి ప్రభూజీ, రాగం కామేశ్వరరావు, ఎస్.దుర్గారావు, కెవి.చలం, ఎస్.విశాలాక్షి, బి.విజయలక్ష్మి, పిసిహెచ్.చంటి, వి.సత్యవతి, నూతలపాటి అప్పలకొండ, బి.సూర్యనారాయణమూర్తి, ఎం.చంద్రరావు, కెవివి.లక్ష్మి, మెప్మా సిబ్బంది సూర్యనారాయణ, మహిళా మండలి పట్టణ అధ్యక్షులు పి.అమ్ములు పాల్గొన్నారు. **ప్రత్తిపాడు** ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేజిస్ట్రేట్ కాటం భాను పాల్గొన్నారు. బార్ ప్రెసిడెంట్ బుగతా శివ, వైస్ ప్రెసిడెంట్ సుగుణ, కార్యదర్శి రాజాల చిట్టిబాబు ప్రసంగించారు. అడారి సుగుణా దేవి, క్రాంతి కుమారి, అనూహ్య, ప్రసన్న, కోర్టు మహిళా సిబ్బంది శ్రీలక్ష్మి, నవీన, మహిళా ప్లీడర్ గుమాస్తాలు దివ్య, విజయలక్ష్మిని జడ్జి కాటం భాను సత్కరించారు. ఆర్.శ్రీనివాస్, బి.మధుబాబు, బార్ సభ్యులు నరసింహారావు, ఎ.హరిబాబు, మల్లేశ్వరరావు, అశోక్, రవి కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. **కరప** మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి గురజనాపల్లిలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గండి వెంకటేశ్వరరావు, పబ్బినీడి చిన్నబాబు, పంపన కన్నారావు, కోట శ్రీను, పబ్బినీడి కష్ణ సాయి, మాసా సత్యనారాయణ, పాలిక నాగబాబు, జొన్నగంటి గంగరాజు, పెంకే రాము, నీలం వివేకానంద, కోటగిరి మహేంద్ర బాబు, బొజ్జా భవాని, పులపకూర శుభమహేష్, మద్దూరి స్వామి, పాల్గొన్నారు. **తాళ్లరేవు** ప్రజా సంఘాల కార్యాలయంలో కె.ఈశ్వరీబాయి అధ్యక్షతన జరిగిన సదస్సులో శ్రామిక మహిళ నాయకురాలు పి.అనంతలక్ష్మి, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు సునీత, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు చొల్లంగి వెంకటలక్ష్మి, ఎస్.జానకి కిరణ్, ఉమామహేశ్వరి తదితరులు మాట్లాడారు. వరలక్ష్మి, మణి, నాగలక్ష్మి, గణికమ్మ, అమ్మాజీ, పాల్గొన్నారు.



కాకినాడ యుటిఎఫ్ కార్యాలయంలో...



పెద్దాపురంలో డ్వాక్రా మహిళల సమావేశంలో మాట్లాడుతున్న జడ్జిబుల్లెమ్మ


ఇంద్రపాలెంలో..



పెద్దాపురంలో మాట్లాడుతున్న సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు బేబిరాణి


కాకినాడలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ గీత తదితరులు



పనైపోయిందని.. ఎక్కడో పారేశారంట యువరానర్..!!



బాధితులకు సాయం అందిస్తున్న అరబిందో ప్రతినిధులు

బాధితులకు అరబిందో సాయం

ప్రజాశక్తి-అన్నవరం (తొండంగి)


తొండంగి మండలంలోని పెరుమాళ్ళపురం పంచాయతీ అవల్దారుపాడులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు ఆరబిందో ఫార్మా తరపున కాకినాడ సెజ్ అధికారులు బుధవారం సాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి సుమారు రూ.3 వేల విలువైన బియ్యం, వంట నూనెలు, పప్పులు, రవ్వలు, చోడి పిండి, చింతపండు మొదలగు నిత్యావసర సరుకులు అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా మరో రూ.ఐదు వేల విలువచేసే వంట సామాగ్రి, దుస్తులు, దోమల బ్యాట్‌లు బాధితులకు సమకూర్చారు. ఈ సహాయాన్ని గ్రామ ఉప సర్పంచ్ పెరుమాళ్ళ లోవరాజు, గ్రామ పెద్దలు గంగిరి అడవయ్య ద్వారా బాధిత కుటుంబాలకు అందజేశారు. కాకినాడ సెజ్ యాజమాన్యం సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.


శుభ్రతకు నోచుకోని వాటర్ ట్యాంకు

వాటర్ ట్యాంక్ వద్ద నాచు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని రాయభూపాలపట్నం ఎస్‌సి పేటలో మంచినీటి బోరు స్పాట్ డెలివరీ ట్యాంక్ చుట్టూ పంచాయితీ సిబ్బంది పరిశుభ్రం చేయకపోవడంతో నాచు కట్టి ప్రమాదకరంగా మారింది. ఈ ప్రాంత మహిళలు పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అనేకమంది ఈ ట్యాంకు వద్ద నాచు వల్ల జారి పడిపోయారన్నారు. ఈ ట్యాంకు పక్కనే మండల పరిషత్ పాఠశాల ఉండటంతో మధ్యాహ్నం భోజనాలు చేసిన తర్వాత విద్యార్థులు చేతులు కడుక్కునేందుకు ఇక్కడికే వస్తుంటారన్నారు. అనేక మంది పిల్లలు కూడా పడిపోతున్నారని, ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి ఈ ట్యాంక్ చుట్టూ పరిశుభ్రం చేయించాలని విజ్ఞప్తి చేశారు.


ఉండూరు రోడ్డులో మరమ్మతు పనులు

తాగునీటి పైపులైన్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-సామర్లకోట

సామర్లకోట పట్టణానికి తాగునీరును అందించే ఉండూరు రోడ్డులోని ప్రధాన పైపు లైన్లు లీకులు కావడంతో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఊబా జాన్ మోజేష్ ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి పైప్‌లైన్ మరమ్మతు పనులను చేపట్టారు. దీంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంచినీటి సమస్య తలెత్తడంతో వాటర్ ట్యాంకుల ద్వారా వార్డులోని ప్రజలకు తాగునీటిని సరఫరా చేశారు. బోర్లపై నడిచే ప్రాంతాలను పరిశీలించి మరికొన్ని ప్రాంతాలకు తాగునీటిని తరలించే కార్యక్రమం చేపట్టారు. త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు మంచినీరు అందిస్తాని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ మరమ్మతులకు కౌన్సిలర్లు సేపేని సురేష్, పితాని కృష్ణ ఉన్నారు.

నేరాలు ఘోరాలు



పట్టుబడ్డ రేషన్ బియ్యం లారీతో అధికారులు

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - ఆలమూరు

తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం నుంచి కాకినాడ వైపు రేషన్ బియ్యం లోడుతో వెళుతున్న లారీని ఆలమూరు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులోని ఎస్.మలుపు దాటిన తరువాత స్పెషల్ బ్రాంచ్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్‌పి సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని జిల్లా పౌరసరఫరాలశాఖకు అప్పగించారు. దీంతో ఎంఎస్‌ఒ టి.సుబ్బరాజు ఆ బియ్యాన్ని రేషన్ బియ్యంగా నిర్ధారించారు. దీంతో తూకం వేసిన 910 బస్తాల బియ్యాన్ని మండపేట ఎఫ్‌సిఐ గోదాముకు తరలించారు. ఆ లారీలో సుమారు రూ. 19.20 లక్షలు విలువైన దాదాపు 23 టన్నుల రేషన్ బియ్యంగా అధికారులు నిర్ధారించారు.

లారీ సీజ్.. డ్రైవర్ అరెస్ట్

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని ఆలమూరు పోలీసులు సీజ్ చేసి డ్రైవర్ బత్తుల ధనరాజును అరెస్ట్ చేశారు. అక్రమ బియ్యం రవాణా సూత్రదారులపై ఆరా తీస్తున్నారు. ఈమేరకు స్థానిక ఎస్ఐ ఎస్.శివ ప్రసాద్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఘటనాస్థలంలో బాధితుడు

స్క్రూడ్రైవర్‌తో దాడి - వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మండపేట

వేములపల్లి గ్రామ శివారు దూకుడుమెట్ట వద్ద ఒక వ్యక్తి మరొక వ్యక్తిపై స్క్రూ డ్రైవర్ తో దాడి చేశాడు. ఈ దాడిలో అతడు మృతి చెందాడు. బుధవారం రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజానగరం మండలం తుంగపాడుకు చెందిన బండి శివ (42)పై అదే గ్రామానికి చెందిన హరీష్ ఇద్దరు కలిసి మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు వేములపల్లి శివారులో మద్యం తాగారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి మధ్య పాత గొడవలు ఘర్షణకు దారి తీసి శివపై హరీష్ స్క్రూ డ్రైవర్ తో దాడి చేసి, అతని తలలో స్క్రూ డ్రైవర్ గుచ్చి అక్కడ నుంచి పరారయ్యాడు. బుధవారం ఉదయం కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న శివను చూసిన స్థానికులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని డిఎస్‌పి బాలచంద్రారెడ్డి, సిఐ శివ గణేష్, ఎస్ఐ శివకష్ణ పరిశీలించి అతనిని 108 సహాయంతో రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించగా అక్కడికి చేరుకునే సమీపంలోనే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఎస్ఐ శివకష్ణ కేసు నమోదు చేయగా సిఐ శివ గణేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నగర్ శివారులోనగర శివారులో గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి 7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కష్ణ భగవాన్ తెలిపారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఎస్‌పి ఆదేశాల మేరకు నగరంలో విస్తత దాడులు నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా నగరంలో వెంకటేశ్వర నగర్ శివారు ముద్దుల లక్ష్మి గోడౌన్ వద్ద కొందరు వ్యక్తులు గంజాయి కలిగి ఉన్నట్లు అందిన సమాచారం ప్రకారం దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. వీరిపై త్రీ టౌన్ లో డిసి షీట్ ఓపెన్ చేశామని పోలీసులు తెలిపారు.న గరంలో ఎటువంటి గంజాయి మాదక ద్రవ్యాలు అమ్ముతున్నట్లు తెలిసిన సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

దాడి చేసిన వారిపై కేసు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామంలో చేతబడి చేస్తున్నాడంటూ వ్యక్తిపై దాడి చేయడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. దీనిపై పోలీసుల వివరాల మేరకు ఈనెల 2న నీలాద్రి పేట గ్రామ శివారు వైఎస్ఆర్ కాలనీలో ఉంటున్న పసగొడుగుల చినబాబురావు చేతబడి చేస్తున్నాడనే ఉద్దేశంతో అతని తమ్ముడు పసుగొడుగుల శ్రీనువాసు మరి కొంతమంది అతని ఇంటికి దౌర్జన్యంగా వెళ్లి అతనిపై దాడి చేసి గాయపరిచారు. అతను వైద్య నిమిత్తం కాకినాడ వెళ్లి వైద్యం చేయించుకుని బుధవారం అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్ కేసు నమోదు చేశారు. సంఘటన స్థలాన్ని జగ్గంపేట బి.సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్ఐ వై. గణేష్ కుమార్ పరిశీలించి ఆ ఇంటి చుట్టుపక్కల కాలనీలో నివసించే వారికి మూఢనమ్మకాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు.


మతిస్థిమితం లేని మహిళను కాపాడిన కానిస్టేబుల్

ప్రజాశక్తి- ధవళేశ్వరం

మతిస్థిమితం లేని మహిళ సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో గోదావరిలో పడిపోవడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న బ్లుకోట్ కానిస్టేబుల్ %ాజ% 1210 డి.శ్రీనివాస్ ఆమె గోదావరిలో పడిపోయినట్లు తెలియగానే వెంటనే అక్కడకు వెళ్ళి అక్కడ ఉన్న వారి సహాయంతో ఆమెను రక్షించి, ఆమె యొక్క వివరాలు అడిగి, ఆమె పేరు అయినవిల్లి.రాజేశ్వరి, భర్త శ్రీహరి, 30 సం.లు, కుతుకులూరు అని తెలియడంతో, సదరు విషయం ఆమె తాలూకా వారికి తెలియపరచగా వారు వచ్చిన తర్వాత ఆమెను వారికి అప్పగించారు. ఆమెకు మతిస్థిమితం లేనట్లు తెలిసింది. ఆమెను కాపాడిన కానిస్టేబుల్ ను అధికారులు అభినందించినారు.

'అశోక' విలాపం ఇప్పుడెందుకు..?

ఎంపీ మార్గాని భరత్ రామ్



మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

'మీరు అధికారంలో ఉన్నారు.. కేంద్ర మంత్రిగా పనిచేశారు.. అప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించలేకపోయారు..ఇన్నాళ్ళ తరువాత నిద్రలేచి నిందలు వేస్తారా అశోక్ గజపతి రాజు గారూ..' అంటూ వైసిపి చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ ప్రశ్నించారు. బుధవారం రాజమండ్రి నగరంలోని శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రం వద్ద మీడియా అడిగిన పలు ప్రశ్నలకు ఎంపీ భరత్ సమాధానాలు ఇచ్చారు. వైసిపి ఎంపీల పనితీరు బాగోలేదని అశోక్ గజపతి రాజు చేసిన వ్యాఖ్యలను ఎంపీ భరత్ దష్టికి పలువురు విలేకరులు తీసుకువచ్చారు. దీనిపై ఘాటుగానే ఎంపీ భరత్ స్పందించారు. ఆనాడు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అశోక గజపతి రాజు కేంద్ర మంత్రి కదా.. కేబినెట్‌లో ప్రత్యేక హోదా ఇవ్వం..స్పెషల్ ప్యాకేజీ ఇస్తాం అన్నప్పుడు ఈ మంత్రి గారు నిద్రపోయారా అని ప్రశ్నించారు. ఆ ముంపు మండలాలు ఇస్తేనే సిఎంగా ప్రమాణం చేస్తానన్న చంద్రబాబు ఆనాడు ఎపికి ప్రత్యేక హోదా ఇస్తేనే సిఎంగా ప్రమాణం, సంతకం చేస్తానంటే అప్పుడే వచ్చేది కదా' అన్నారు. టిడిపి చంద్రబాబు వల్ల ఈ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఆనాడే ప్రత్యేక హోదా ఇవ్వకుంటే ఎన్‌డిఎ నుండి బయటకు వస్తే.. రాష్ట్రానికి ఈ ఖర్మ ఉండేది కాదన్నారు. తాము అప్పటి టిడిపి ఎంపీల్లా సన్నాయి నొక్కులు నొక్కడం లేదని, అవకాశం వచ్చినప్పుడల్లా కేంద్ర ప్రభుత్వాన్ని మొహమాటం లేకుండా నిలదీస్తూనే ఉన్నామన్నారు.

'ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్న ఉత్తర కుమారుడు లోకేష్ నీ భాష ఏంటో, నీ బాధ ఏంటో మాకు సరే..నీ కూడా తిరిగే వారికే అర్థం కాదు' న్నారు. యువగళమా అది గందరగోళమో అర్థం కావడం లేదన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం



బాధితులకు సాయం అందిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - పెదపూడి

అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు బాధిత కుటుంబాలను ఎంఎల్ఎ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా వర్తించే అన్ని సౌకర్యాలు, పథకాలు వెంటనే అందించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం వైసిపి నాయకులు సమకూర్చిన రూ.20వేల నగదు, 50 కేజీల బియ్యం, ప్రభుత్వ పరంగా మరో 30 కేజీల బియ్యాన్ని ఎంఎల్ఎ బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా తులసి, జెడ్‌పిటిసి సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, ఎంపిటిసి సభ్యుడు సమ్మంగి దుర్గాప్రసాద్, బిసి సెల్ మండల కన్వీనర్ పప్పు సింహాచలం, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, గ్రామ కన్వీనర్ మీసాల నాగరాజు. పాల్గొన్నారు.



ఉల్లి కషాయం తయారు చేస్తున్న సిబ్బంది

పంట తెగుళ్లకు ఉల్లి కషాయం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వరి పంటల నాశించే క్రిమి కీటకాలను, తెగుళ్లను నివారించడంలో ఉల్లి కషాయం సంజీవినిలా పని చేస్తుందని ప్రకతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ మజ్జి నాగేశ్వరావు అన్నారు. ఏలేశ్వరం శివారు అప్పన్నపాలెం రైతుల ఆధ్వర్యంలో 500 లీటర్ల ఉల్లి కషాయాన్ని ప్రయోగాత్మకంగా తయారు చేశారు. వార్డు కౌన్సిలర్ బ్యాంగిల్ వెంకటరమణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు రైతులు ఉల్లి కషాయం తయారీలో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ దాళ్వా పంటలకు అధికంగా తెగుళ్ల వచ్చే అవకాశం ఉందని, తక్కువ ధరకు రైతులు ఉల్లి కషాయాన్ని తయారుచేసి వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ సిబ్బంది ముదర ఏసుబాబు, ఎస్.సత్యవేణి, కొండేటి రాజారత్నం, బుగత అరుణ, నాగలక్ష్మి ఉన్నారు.

కల్వరి చర్చిలో పలువురికి వైద్య సేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కట్టమూరు పుంతలోని కల్వరి మిరాకిల్ చర్చిలో బుధవారం క్రాప్స్ అధ్యక్షులు డాక్టర్ లంక పురుషోత్తం దాస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో కళ్లజోళ్లు ఏర్పాటుకు 23 మందిని, కంటి ఆపరేషన్లు చేసేందుకు 16 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో క్రాప్స్ సెక్రటరీ ఎం.సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ జి.సత్యానందం, జిల్లా జాయింట్ సెక్రటరీ డాక్టర్ సిబిఐ.సుకుమార్, కోశాధికారి కె.రాజారావు, మేరీ రాజకుమారి, కంటి వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు ట్రై సైకిల్ అందజేత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక 41వ డివిజన్ కోటిలింగాల పేటకు చెందిన టిడిపి కార్యకర్త శోభన బాబుకు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున బుధవారం ట్రై సైకిల్ అందచేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో శోభన్‌బాబు తన కాలు కోల్పోయారు. స్థానిక టిడిపి నాయకుల ద్వారా విషయం తెలుసుకుని వాసు స్పందించి తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున ట్రై సైకిల్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు తాము, తమ తెలుగుదేశం పార్టీ ఇలాగే అండగా నిలుస్తామన్నారు.

శిథిలావస్థకు తుల్యభాగ వంతెన

ప్రజాశక్తి-మండపేట



ప్రమాదకరంగా ఉన్న తుల్యభాగ వంతెన

తాపేశ్వరం శివారు పేకేటిపాకల తుల్యభాగ మేజర్ డ్రెయిన్‌పై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాలువ అవతల గట్టున పశువుల ముకాములు ఉన్నాయని దీంతో నిత్యం రైతులు, పశుపోషకులు, కూలీలు ఈ వంతనపై రాకపోకలు సాగిస్తుంటామన్నారు. అంతేకాకుండా పశువులకు అనారోగ్యం, టీకాలు తదితర వాటి కోసం ఈ వంతుని మీదుగానే గ్రామం, తాపేశ్వరంలోని పశువైద్యశాలకు తీసుకు వెళ్లాల్సి ఉంటుందని వారు చెబుతున్నారు. ఈ వంతెన శిథిలావస్థకు చేరుకోవడం, రెండు వైపులా రక్షణ గోడలు లేకపోవడంతో మూగజీవాలతో పాటు, ప్రజలు తరచూ ప్రమాదాల గురవుతున్నారని వారు చెబుతున్నారు.

ఇటీవల కాలంలో ఈ వంతెన నుంచి జారిపడి రెండు గేదెలు మృతి చెందాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గత కొద్ది రోజుల క్రితం పశువుల పాక దగ్ధం కావడంతో గేదె కాలిపోయిందని దానికి వైద్యం చేయించేందుకు తీసుకెళ్లిన ప్రైవేటు వైద్యులు ఈ వంతెన మీద నుండి జారిపొడి గాయాల పాలు అయ్యాడని పశు పోషకుడు చెబుతున్నాడు. ఇప్పటికైనా శిథిలావస్థ వంతెన చెంతనే నూతన వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.

సోమిరెడ్డి మృతికి గన్ని సంతాపం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఉషా ఆగ్రో ఏజన్సీస్ అధినేత కర్రి సోమిరెడ్డి మృతికి గుడా మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. సోమిరెడ్డి గన్నికి చిన్ననాటి స్నేహితుడు. సోమిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చదువుకునే రోజుల్లో వారి స్నేహాన్ని జ్ఞాపకం చేసుకుంటూ దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఎప్పుడు కనబడినా ఆప్యాయంగా పలకరించే స్నేహితుడు ఇక లేడన్న వార్త నమ్మలేకపోతున్నానని గన్ని ఆవేదన వ్యక్తం చేశారు. గన్ని వెంట గంగరాజు డెయిరీ అధినేత నిమ్మలపూడి గోవింద్, గన్ని స్నేహితుడు ఎన్‌సివిఎన్.ఆచారి ఉన్నారు.

జనసేన ఆధ్వర్యంలో సాయం

ప్రజాశక్తి-నల్లజర్ల



సాయం అందిస్తున్న సువర్ణరాజు

ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నిర్వాసితులైన అల్లే గణేష్ కుటుంబానికి జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో రూ.10వేల నగదు, 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ దేవరపల్లి మండల నాయకులు కాట్నం గణేష్, పొలిమాటి నాని, నల్లజర్ల నాయకులు చోడసాని బాపిరాజు, రుద్ర శ్రీను, ఉన్నమట్ల రామకృష్ణ, పిల్లి కాంతారావు, ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, అయ్యవరం గ్రామ జేనసేన నాయకులు శివకృష్ణ, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా వరప్రసాద్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్



వరప్రసాద్‌ను సన్మానించిన సంఘ నాయకులు

అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా ఎన్నికైన బోణం సత్య వరప్రసాద్ ని బుధవారం ఆయన స్వగ్రహం వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరద సత్తిబాబు, అనుపోజు భగవాన్,మానేపల్లి ప్రకాష్, కర్రీ నారాయణరావు, రాజు బ్రదర్స్, కొసనా చిన్న, వరద రవి, పెదపాటి సత్తిబాబు, ఎం. మణికంఠ, వరద శీను, తమిరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో హోలీ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలంలోని పలు గ్రామాల్లో హోలి పండుగను బుధవారం ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. చిన్నారులు రంగురంగులతో నీళ్ల చల్లుతూ కేరింతల కొట్టారు. హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటు ఆనందాలు పంచుకున్నారు.

యానాం వార్తలు

నేడు పుదుచ్చేరి బడ్జెట్ సమావేశాలు

ప్రజాశక్తి - యానాం

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో అసెంబ్లీ వార్షిక బడ్జెట్ సమావేశాలు గురువారం లెఫ్టినెంట్ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ ప్రసంగంతో ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.11,600 కోట్లకు కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ హాజరు కానున్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్ఎఒ

హెల్తీ ఉమెన్-హెల్తీ ఇండియా ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోలో హెల్తీ ఉమెన్ హెల్తీ ఇండియా సైకిల్ ర్యాలీని బుధవారం నిర్వహించారు. ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, స్టాఫ్ నర్సు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.

యానాంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి అధ్యక్షత వహించి మాట్లాడారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా కషి చేయాలని కోరారు. ఈ సభలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రగతిని సాధించాలన్నారు. పుదుచ్చేరి ఎన్‌డిఎ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు పొందని కుటుంబంలో 21 నుంచి 51 మధ్య వయసుగల మహిళలకు రూ.1000 ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రంగస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి రెయ్యా శ్రీనివాస్, ఎస్‌పి రఘునాయగన్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలో స్థానిక బాలయోగి వారధి వద్ద వెలసిన దొడ్డి గంగమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఆలయ ధర్మకర్తలు కోన రామచంద్రరావు భవానీ దేవి, సూరిబాబు సత్య చంద్రావతి దంపతులు బుధవారం శంకుస్థాపన చేశారు. ప్రముఖ వాస్తు సిద్ధాంతి పెద్దింశెట్టి రామస్వామి, కోన అప్పారావు మాస్టారు ఆధ్వర్యంలో కోణంబట్ల శ్రీరామచంద్రమూర్తి శర్మ, సాయి సతీష్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యానాం కాపు సంఘం ప్రెసిడెంట్ కాటంశెట్టి వెంకట రామమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోన వివిహెచ్ సత్యనారాయణ (కొండబాబు), కవల గణపతిరావు, గొర్రెల శ్రీనివాస్, కోన సుబ్బారావు, వేగేశ్న భాస్కర్ రాజు పాల్గొన్నారు.